www.kandilinews.com

# కందిలి

న్యూస్.. దారిచూపే దీప శిఖ

శనివారం | 31.01.2026 సంపుటి: 01 | సంచిక: 179 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800





మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

**70365 45130**

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి


- ఉమ్మడి మెదక్ జిల్లాలోని 19 మున్సిపాలిటీల్లో పోటీకి చాలా మంది ఆసక్తి
- చివరి రోజు భారీ సంఖ్యలో దాఖలైన నామినేషన్లు
- నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3వరకు అవకాశం
- స్వతంత్రులు, అసంతృప్తులను బుజ్జగించే పనిలో నేతలు

2 లో

# తొలి అంకం.. విజయవంతం!





# సాధువు ముసుగు.. గంజాయి సాగు

- నారాయణఖేడ్ మండలం పంచగామలో గుర్తించిన ఎక్సైజ్ పోలీసులు
- చుట్టుపక్కల సాధువుగా పేరున్న నర్సయ్య మహారాజ్ తీరిది
- గంజాయి మొక్కలతో పాటు విత్తనాలు కూడా స్వాధీనం
- దీని విలువ మార్కెట్లో -రూ.70 లక్షల వరకు ఉంటుందని అంచనా

3 లో

# కాంగ్రెస్ వైఫల్యాలను.. ప్రజలు గమనిస్తున్నారు!

- పాలనపై ప్రజల్లోనే కాదు.. ఆ పార్టీ నేతల్లోనూ తీవ్ర అసంతృప్తి
- మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ సత్తా చాటుతాం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- రామాయంపేటకు చెందిన కాంగ్రెస్ నేత
- సుప్రభాత రావుకు సాదరంగా పార్టీలోకి ఆహ్వానం

3 లో








# తొలి అంకం.. విజయవంతం!



- ఉమ్మడి మెదక్ జిల్లాలోని 19 మున్సిపాలిటీల్లో పోటీకి చాలా మంది ఆసక్తి
- చివరి రోజు భారీ సంఖ్యలో దాఖలైన నామినేషన్లు
- నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3వరకు అవకాశం
- స్వతంత్రులు, అసంతృప్తులను బుజ్జగించే పనిలో నేతలు

కందిలి, సంగారెడ్డి

మున్సిపల్ ఎన్నికల్లో తొలి అంకం విజయవంతంగా ముగిసింది. నామినేషన్ల దాఖలు గడువు జనవరి 30తో ముగిసింది. చివరి రోజు చాలా మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు కూడా ఈసారి అధిక సంఖ్యలోనే నామినేషన్లు సమర్పించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొత్తం 19 మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్నాయి. సంగారెడ్డిలో 11, మెదక్ జిల్లాలో 4, సిద్దిపేట జిల్లాలో 4 మున్సిపాలిటీల్లో అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

**ఫిబ్రవరి 3 వరకు అవకాశం!**

నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు అవకాశం ఉంది. అదే రోజు పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఇప్పటికే తమ పార్టీ అభ్యర్థులెవరనే విషయాన్ని దాదాపుగా ప్రకటించిన ఆయా పార్టీల నేతలు, తమ అభ్యర్థులకు బీఫామ్స్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అసంతృప్తులను, స్వతంత్ర అభ్యర్థులను బుజ్జగించే పనిలో పడ్డారు.



**సిద్దిపేట జిల్లా!**

| | |
|---|---|
| హుస్నాబాద్ | 149 |
| గజ్వేల్ | 185 |
| దుబ్బాక | 235 |
| చేర్యాల | 85 |

**మెదక్ జిల్లా!**

| | |
|---|---|
| మెదక్ | 271 |
| రామాయంపేట | 118 |
| నర్సాపూర్ | 138 |
| తూప్రాన్ | 141 |

**సంగారెడ్డి జిల్లా!**

| | |
|---|---|
| సంగారెడ్డి | 394 |
| సదాశివపేట | 223 |
| అందోలు – జోగిపేట | 228 |
| జహీరాబాద్ | 326 |
| కోహిర్ | 126 |
| నారాయణఖేడ్ | 153 |
| గడ్డపోతారం | 168 |
| జిన్నారం | 166 |
| ఇంద్రేశం | 235 |
| గుమ్మడిదల | 169 |
| ఇస్నాపూర్ | 245 |





# సాధువు ముసుగు.. గంజాయి సాగు

**నారాయణఖేడ్ మండలం పంచగామలో గుర్తించిన ఎక్సైజ్ పోలీసులు**

- **చుట్టుపక్కల సాధువుగా పేరున్న నర్సయ్య మహారాజ్ తీరిది**
- **గంజాయి మొక్కలతో పాటు విత్తనాలు కూడా స్వాధీనం**
- **దీని విలువ మార్కెట్లో -రూ.70 లక్షల వరకు ఉంటుందని అంచనా**

**కందిలి, సంగారెడ్డి**



ఆయనొక సాధువు. చుట్టుపక్కల ప్రాంతవాసులందరికీ ఒక పూజారి అని తెలుసు. కానీ చివరకు గంజాయి సాగు చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పంచగామ గ్రామంలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గ్రామ దేవాలయంలో పూజారిగా, పరిసర గ్రామాల్లో నర్సయ్య మహారాజ్ గా చెలామణి అవుతున్న వ్యక్తి దేవాలయ ప్రాంగణంలో పూల తోట పేరుతో గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. డీటీఎఫ్ సీఐ దుబ్బాక శంకర్, ఎస్సైలు హన్మంత్, అనుదీప్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 685 గంజాయి మొక్కలు, 17.741 కేజీల గంజాయి, 0.897 కేజీల గంజాయి విత్తనాలు, రూ.30 వేల నగదు, వెయింగ్ మిషన్ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి విలువ సుమారు రూ.70 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితుడు చాలాకాలంగా గంజాయి సాగు చేసి ప్యాకెట్ల రూపంలో విక్రయాలు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. నర్సయ్య మహారాజ్‌ను అరెస్టు చేసి నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. ఈ కేసు ఛేదనలో పాల్గొన్న డీటీఎఫ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం, మెదక్ డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ఇతర ఉన్నతాధికారులు అభినందించారు.





# కాంగ్రెస్ వైఫల్యాలను.. ప్రజలు గమనిస్తున్నారు!

- **పాలనపై ప్రజల్లోనే కాదు.. ఆ పార్టీ నేతల్లోనూ తీవ్ర అసంతృప్తి**
- **మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ సత్తా చాటుతాం**
- **మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**
- **రామాయంపేటకు చెందిన కాంగ్రెస్ నేత**
- **సుప్రభాత రావుకు సాదరంగా పార్టీలోకి ఆహ్వానం**

**కందిలి, మెదక్**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మెదక్ నియోజకవర్గంలోని రామాయంపేటలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సి. సుప్రభాత్ రావు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి, బీఆర్ఎస్ లో చేరారు. సుప్రభాత్ రావు గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో NSUI నుంచి పీసీసీ సెక్రటరీ వరకు వివిధ హోదాల్లో పనిచేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు నివాసంలో ఆయన పార్టీ మారారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మెదక్ సీనియర్ నాయకులు కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సుప్రభాత్ రావు తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. వారికి హరీష్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**ప్రజల్లోనే కాదు..పార్టీ నేతల్లోనూ అసంతృప్తి!**

“రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లోనే కాదు.. ఆ పార్టీ సొంత నాయకుల్లోనూ తీవ్ర అసంతృప్తి ఉంది. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసింది శూన్యం. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చేతులెత్తేశారు. అందుకే అభివృద్ధిని కాంక్షించే కరుడుగట్టిన కాంగ్రెస్ వాది సుప్రభాత్ రావు లాంటి సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు.రామాయంపేటలో సుప్రభాత్ రావు చేరికతో పార్టీ మరింత బలోపేతం అయ్యింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేటలో ఎగిరేది గులాబీ జెండానే. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జరగబోయే అన్ని మున్సిపాలిటీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయబోయేది, విజయ ఢంకా మోగించేది బీఆర్ఎస్ పార్టీ”నే అంటూ హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.




# కీలక ఖనిజాల పరిశోధనకు...

## మహీంద్రా యూనివర్సిటీ–ఐఐటీ హైదరాబాద్ ఒప్పందం

**కందిలి, సంగారెడ్డి:** కీలక ఖనిజాల రంగంలో పరిశోధన, నైపుణ్యాభివృద్ధిని బలోపేతం చేయడానికి మహీంద్రా యూనివర్సిటీ, ఐఐటీ హైదరాబాద్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంలో కీలక ఖనిజాలు, స్థిరమైన మైనింగ్, ఖనిజ-బొగ్గు ప్రాసెసింగ్, ఉక్కు తయారీ, అరుదైన భూమి ఖనిజాల తవ్వకం, మైనింగ్‌లో ఏఐ, డేటా అనలిటిక్స్, డ్రోన్లు, స్వయంచాలక వ్యవస్థలపై సంయుక్త పరిశోధనలు నిర్వహించనున్నారు. ఐఐటీ హైదరాబాద్‌లోని కీలక ఖనిజాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు మహీంద్రా యూనివర్సిటీ స్పోక్ ఇన్‌స్టిట్యూట్‌గా వ్యవహరిస్తుంది. సంయుక్త పరిశోధన, శిక్షణ, అధ్యాపకులు-విద్యార్థుల మార్పిడి, స్టార్టప్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా జాతీయ కీలక ఖనిజాల మిషన్ లక్ష్యాలకు తోడ్పాటు అందించనున్నారు.



# దారి దోపిడీ కేసును ఛేదించిన...

# జహీరాబాద్ పోలీసులు

- **రూ.4.70 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**
- **దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు నిందితుల రిమాండ్**
- **అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**కందిలి, సంగారెడ్డి :** జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారి దోపిడీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ నెల 22న సాయంత్రం ఆదర్శనగర్ కాలనీలో ఇంటికి వెళ్తున్న ఓ మహిళను పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కత్తితో బెదిరించారు. ఆమె మెడలోని రెండున్నర తులాల పుస్తెలతాడును దోచుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు అయింది. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం ఉదయం అల్గోల్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు దారి దోపిడీకి పాల్పడినట్లు అంగీకరించారు. నిందితుల నుంచి 2.5 తులాల పుస్తెలతాడు, రెండు కత్తులు, ఒక పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. నిందితులు ఆయాజ్, మహ్మద్ నిజాం అని గుర్తించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సైదా నాయక్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ కెమెరాల ఆధారంగా కేసును ఛేదించామని తెలిపారు. ప్రజలు సీసీటీవీల ప్రాధాన్యతను గుర్తించి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్, ఐడీ పార్టీ సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు. రివార్డులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు.



## అభ్యర్థులతో కలిసి... నామినేషన్ల కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి!

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులు ఉత్సాహపూరిత వాతావరణంలో నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కందిలి, పటాన్ చెరు





## ఇస్నాపూర్ 4వ వార్డు అభ్యర్థిగా... నీలం కవిత!

కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ సతీమణి నీలం కవిత మున్సిపల్ ఎన్నికల బరిలో దిగారు. ఇస్నాపూర్ 4వ వార్డు నుంచి ఆమె కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా దుర్గమ్మ సన్నిధిలో నామినేషన్ పత్రాలు ఉంచి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె విజయానికి తామంతా కృషి చేస్తామని స్థానిక మహిళలు, పార్టీ నేతలు, కార్యకర్తలు తెలిపారు.

కందిలి, పటాన్ చెరు



## బీఆర్ఎస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా!

- సంగారెడ్డిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్
- 32, 33 వార్డుల్లో తిరుగుతూ ఓటర్లకు విజ్ఞప్తి

కందిలి, సంగారెడ్డి

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని 32, 33 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు సంబంధించిన బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలుకాలేదని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలుకావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎన్నికల ఇన్చార్జి రాజనర్సు, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చి రెడ్డి, అభ్యర్థులు నాయికోటి నవీన్, గోవర్ధన్ నాయక్, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జాతిపితకు.. ఘన నివాళులు!

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని ఆయన విగ్రహానికి స్థానిక నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాద్రి ప్రిథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు. అహింస, సత్యం, శాంతి అనే మార్గాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గాంధీజీ చూపిన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని వివరించారు. సమాజ హితమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కందిలి, పటాన్ చెరు





## బస్తీవాసులతో కలిసొచ్చి.. నామినేషన్ వేసిన కూన వనిత!

సంగారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థి కూన వనిత సంతు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తమ బస్తీకి చెందిన మహిళలు, పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆమె రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. అనంతరం ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్దయెత్తున నినాదాలు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి పట్టణంలోని 23వ వార్డు నుంచి కూన వనిత పోటీ చేస్తున్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఇప్పటికే ఆమెను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి అని ప్రకటించారు.

కందిలి, సంగారెడ్డి






# చివరి రోజు...
# నామినేషన్ల జోరు!

మున్సిపల్ ఎన్నికల క్రతువులో తొలి అంకం విజయవంతంగా ముగిసింది.

మున్సిపాలిటీల్లో కౌన్సిలరు అభ్యర్థులుగా నిల్చుకునేందుకు భారీ సంఖ్యలో నాయకులు ఆసక్తి చూపారు. వివిధ పార్టీల నుంచి వారు నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్రులు కూడా పోటీకి సై అంటున్నారు. నామినేషన్ల దాఖలుకు శుక్రవారంతో గడువు ముగిసింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 19 మున్సిపాలిటీల్లోనూ చివరి రోజు నామినేషన్ల జోరు కొనసాగింది. ఉదయం నుంచే నామినేషన్లు వేసేందుకు అభిమానులు, కార్యకర్తలతో కలిసి అభ్యర్థులు కదిలొచ్చారు. ఈనెల 31న నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3వరకు ఉపసంహరణలకు అవకాశం ఉంది. అదే రోజు సాయంత్రం తుది జాబితాలను అధికారులు వెల్లడిస్తారు.

కందిలి, సంగారెడ్డి














సదాశివపేట మున్సిపాలిటీలోని 21వ వార్డు నుంచి ఎండీ ఖయ్యుమ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన సీపీఎం అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పాల్గొన్నారు. ఎర్రజెండా అండతో పోటీ చేస్తున్న అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కందిలి, సంగారెడ్డి



## ప్రత్యేక పూజలు చేసి... ప్రచారం ప్రారంభించి!

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. ప్రచారం ప్రారంభించడానికి ముందు ఆయన నర్సాపూర్ పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందిలి, నర్సాపూర్



# సంగారెడ్డి మున్సిపాలిటీలో.. 32 మంది అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్!

- మరో ఆరుస్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనే విషయంలో ఉత్కంఠ
- త్వరలోనే వారి పేర్లనూ వెల్లడిస్తామన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

కందిలి, సంగారెడ్డి

సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అభ్యర్థులను సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుక్రవారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎన్నికల సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి , ఎన్నికల ఇన్చార్జి, సిద్దిపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నరసింహులు, మాజీ సీడీసీ ఛైర్మన్లు కాసాల బుచ్చి రెడ్డి, విజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీహరి, హాకీమ్ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డులున్నాయి. ఇందులో ప్రస్తుతం 32 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. మిగతా 06 స్థానాల్లో ఎవరు బరిలో ఉంటారనే విషయం త్వరలోనే చెబుతున్నామన్నారు.

### సంగారెడ్డి మున్సిపల్.. బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ఇదిగో!

| | |
|---|---|
| వార్డు నంబర్ 1 | దండు నర్సిములు |
| వార్డు నంబరు 2 | #పెండింగ్ |
| వార్డు నంబర్ 3 | నంద నాయకుల నరసింహారాజు |
| వార్డు నంబర్ 4 | కసిని శ్రీకాంత్ |
| వార్డు నంబర్ 5 | షాజిదా బేగం |
| వార్డు నంబరు 6 | #పెండింగ్ |
| వార్డు నంబర్ 7 | మొగుళ్ల శరత్ యాదవ్ |
| వార్డు నంబర్ 8 | కర్రే సురేష్ |
| వార్డు నంబర్ 9 | లాడే శిరీష బాలు |
| వార్డు నంబర్ 10 | ప్యాట విఠల్ రెడ్డి |
| వార్డు నంబర్ 11 | పొన్న దశరథ్ రెడ్డి |
| వార్డు నంబర్ 12 | పొన్న రాజేందర్ రెడ్డి |
| వార్డు నంబరు 13 | #పెండింగ్ |
| వార్డు నంబర్ 14 | అల్లూరి లక్ష్మణ్ |
| వార్డు నంబరు 15 | #పెండింగ్ |
| వార్డు నంబర్ 16 | కొత్తపల్లి శ్రీకాంత్ |
| వార్డు నంబర్ 17 | నౌషిన్ |
| వార్డు నంబర్ 18 | దుర్గాల లక్ష్మి |
| వార్డు నంబర్ 19 | చాకలి స్వప్న |
| వార్డు నంబర్ 20 | గౌసియా బేగం |
| వార్డు నంబర్ 21 | #పెండింగ్ |
| వార్డు నంబర్ 22 | మున్నూరు విష్ణువర్ధన్ |
| వార్డు నంబర్ 23 | ఎం.ఆర్. మనోరంజని |
| వార్డు నంబర్ 24 | అరిఫా బేగం |
| వార్డు నంబర్ 25 | అంజుమ్ |
| వార్డు నంబర్ 26 | ఎండీ జీషన్ పర్వేజ్ |
| వార్డు నంబర్ 27 | నక్క మంజులత |
| వార్డు నంబర్ 28 | కాశిపురం లక్ష్మి |
| వార్డు నంబర్ 29 | బేగరి శ్రీకాంత్ |
| వార్డు నంబరు 30 | #పెండింగ్ |
| వార్డు నంబర్ 31 | శంకరి విజేందర్ రెడ్డి |
| వార్డు నంబర్ 32 | నాయకోటి అశ్విని |
| వార్డు నంబర్ 33 | ఆర్.వి. గోవర్ధన్ నాయక్ |
| వార్డు నంబర్ 34 | షబానా బేగం |
| వార్డు నంబర్ 35 | శంకరనోళ్ల శైలజ |
| వార్డు నంబర్ 36 | లాడే మనీలా |
| వార్డు నంబర్ 37 | బలవంతుల జలేందర్ రావు |
| వార్డు నంబర్ 38 | ఎండీ జాఫర్ |




## సొంత గూటికి... తిరిగి చేరుకున్నారు!

జహీరాబాద్ మున్సిపాలిటీలోని పాత 23వ వతన్ భాగ్ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ మేరాజ్ ఉన్నాసా బేగం, కో ఆప్షన్ మెంబర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అక్బర్ తో పాటు మోయిన్, పలువురు మహిళా నేతలు తమ సొంత గూటికి చేరారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి దేవీప్రసాద్ రావు, డీసీఎంఎస్ ఛైర్మన్ శివకుమార్ తదితరుల సమక్షంలో గులాబీ కుండువాలు కప్పుకున్నారు. గతంలో బీఆర్ ఎస్ పార్టీని విడిచిపెట్టి వెళ్లిన వీరు, తిరిగి గులాబీ జెండా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ తంజిం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కందిలి, జహీరాబాద్

Printed by SAKETH PUBLICATIONS, Published by Surkanti Rajender Reddy on behalf of Surkanti Rajender Reddy. Printed at Sangareddy and Published at H.No. 5-8-134/8, Plot No.75, Chanakyapuri Colony, Near St.Anthony School, Sangareddy, Telangana- 502001, Editor: Surkanti Rajender Reddy, RNI. NO. TGTEL/25/A 1800. Ph.7036545130. Emai id: Kandilinews@gmail.com